క్లుప్తంగా

ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్

నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాషా దినోత్సవాన్ని మంగళవారం ఆంగ్ల విభాగం వారు ఘనంగా నిర్వహించారు. ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ ఎం. పంకజ స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. అధ్యాపకులు డాక్టర్ ఎం.రేవతి ఆంగ్ల భాషా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సభాధ్యక్షులు డాక్టర్ ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ షేక్స్పియర్‌కు ఉన్న అసమాన భాషా ప్రావీణ్యాన్ని కొనియాడారు. షేక్స్పియర్ వినియోగించిన గొప్ప పదజాలం, అసమానమైన తెలివి, మానవ స్థితిగతులపై యుగాలుగా ప్రతిధ్వనిస్తూనే ఉందని చెప్పారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.భాస్కర్ రాజు మాట్లాడుతూ నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్ల భాషా నైపుణ్యాలకు అత్యంత ప్రాముఖ్యత ఉందని చెప్పారు. ఇంగ్లీషులో ప్రావీణ్యం ఉన్న వారికి అవకాశాలు అధికంగా ఉంటాయని చెప్పారు.

పేదింటి విద్యాకుసుమాలకు సత్కారం



పాఠశాలలో విద్యార్థినులకు సత్కారం

పుత్తూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు బహుజన సేవా సంఘం అధ్యక్షుడు దిలీప్ తెలిపారు. వడమాలపేట జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తొలి మూడు స్థానాలను కైవసం చేసుకొన్న జి.తరుణ్(573), సి.అంజెరప్ప(573), పి.హేమ(572), జి.మోగి(568)ని మంగళవారం సంఘం తరపున జ్ఞాపికలతో సత్కరించారు. బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.షాలిని (543), సి.సుజాత (516), ఏ.లిఖిత (503)ను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణా నవనీతం, విమల, సంఘం నాయకులు మునస్వామి, భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్ధగిరి క్షేత్రంలో చైత్ర పౌర్ణమి వేడుకలు



మహారాజరాణిగా గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం పౌర్ణమి వేడులకు ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామికి అభిషేకం, పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యం సమర్పించారు. స్వామికి ప్రత్యేక అలంకరణ చేసిన తర్వాత వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పౌర్ణమి వేడుకలను తిలకించడానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదాలు పంపిణీ చేశారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం

పౌర్ణమి సందర్భంగా ఆలయంలోని మండపంలో అర్చకులు సుదర్శన హోమాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అర్చకులు కలశ పూజ చేసి కలశారాధన చేశారు. అర్చకులు హోమం నిర్వహించి వేదమంత్రోచ్ఛరణ చేశారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రిలో ప్రాకారోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించడానికి విచ్చేసిన భక్తుల కాలక్షేపం కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ హనుమంతు రావు ఆలయంలో వేడుకలను పర్యవేక్షించారు.

ఘనంగా చిత్రపౌర్ణమి వేడుకలు

గుడిపాల: మండలంలోని 197రామాపురంలో వెలసి ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో మంగళవారం చిత్రపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5గంటలకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి కాకడి హారతి దీపారాధన చేశారు. స్వామి వారికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 12గంటలకు భక్తులందరికీ అన్నదానం చేశారు. సాయంత్రం చంద్రపూజ, కలశపూజ, అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమంతో ఉత్సవమూర్తులైన గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి విశేషాలంకరణతో అలంకరించి మహారాజరాణి అలంకారంలో పుష్ప పల్లకి సేవలో రామాపురం గ్రామవీధుల్లో భక్తులందరికీ దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బ్రహ్మయ్య భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.



ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న మంత్రి రోజా, ఎంపీ రెడ్డెప్ప



ఓటర్లను అభ్యర్థిస్తున్న మంత్రి రోజా, ఎంపీ రెడ్డెప్ప



ఎన్నికల ప్రచారంలో మంత్రి భర్త ఆర్కే సెల్వమణి



అభివృద్ధి చేసి చూపాం.. ఆదరించండి

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక సీఎం జగన్
- చంద్రబాబు ఒక్క పథకమైనా తీసుకొచ్చారా..?
- ఎన్నికల ప్రచారంలో మంత్రి రోజా, ఎంపీ రెడ్డెప్ప

పుత్తూరు: సంక్షేమం అందించాం, అభివృద్ధి చేశామని, ఎన్నికల్లో మరోసారి ఆదరించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖా మంత్రి ఆర్కే రోజా, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప ఓటర్లను అభ్యర్థించారు. వడమాలపేట మండలం ఎస్వీపురం పంచాయతీలోని గంధపు హరిజనవాడ, జానావారి కొటాల, బేరివారి కండ్రిగ, కేఆర్ కొటాల, ఎస్వీపురం ఆదిఆంధ్రవాడ, ఎస్టీ కాలనీ, వడ్డిపల్లి, తొటిమాలపల్లి గ్రామాల్లో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి చెందిన కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి గ్రామంలో మంత్రి, ఎంపీలకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించిన ముఖ్యమంత్రి దేశంలో మొత్తం మీద ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. ఈ ఐదేళ్ల పాలనలో అర్హుల ఇంటికే ప్రభుత్వ పథకాలు అందాయన్నారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం జగనన్న అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను మారుమూల పల్లెకు తీసుకొచ్చి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని వివరించారు. మహిళలకు ఆర్థికంగా అండగా నిలబడి మహిళా పక్షపాతిగా జగనన్న ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఈ కారణంగానే మహిళలంతా జగనన్నకు అండగా నిలుస్తున్నారని వివరించారు. చంద్రబాబు కుటిల రాజకీయాలకు కాలం చెల్లిందన్న విషయం 2019 ఎన్నికల్లోనే రుజువైందన్నారు. టీడీపీ తీసుకొచ్చిన ఒక్క మంచి సంక్షేమ పథకాన్ని చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. బాబు ఎన్నికల హామీలను ఓటు హక్కు లేని వారు కూడా నమ్మరని చెప్పారు త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగించడం, జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని తేల్చి చెప్పారు. గత ఐదేళ్లుగా అందించిన సేవలను గుర్తించి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ నగరి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి రోజమ్మను గెలిపించండి

నగరి మహిళా ఎమ్మెల్యేగా మంత్రి ఆర్కే రోజాకు హ్యాట్రిక్ విజయం అందించాలని వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపాలిటీ 4వ వార్డులో మంగళవారం మంత్రి రోజా కుటుంబ సభ్యులు లక్ష్మీ, సుమతి, లావణ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో మంత్రి రోజమ్మ పుత్తూరులో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. లక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు. సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రతి కుటుంబం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి రోజమ్మ నేతృత్వంలో పుత్తూరు మండలంలో పలు అభివృద్ధి జరిగినట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలను గుప్పిస్తున్నారని వాటిని నమ్మవద్దని కోరారు. జగనన్న సైనికురాలిగా, మీ ఇంటి ఆడపడుచుగా అహర్నిశలు ప్రజాక్షేమం కోసం పనిచేస్తున్న మంత్రి రోజమ్మను నగరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు అందుకున్న వారందరూ ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హేమలత, రాజేశ్వరి, రాధ, వనిత, భానుమతి, రాధ, జయలక్ష్మీ, జ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తప్పటడుగు వేశారు.. సరిదిద్దుకున్నారు..

పుత్తూరు: వడమాలపేట మండలం ఎస్వీపురం గ్రామంలో మంగళవారం రాత్రి వైస్ ఎంపీపీ ఉపేంద్ర ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో తోటమాల పల్లెకు చెందిన మహేంద్ర, శివ, రాధాకృష్ణ, ఎస్వీపురం నుంచి గురకానాని, ఆదిఆంధ్రవాడకు చెందిన అజయ్,మధు, చందు, రవిబాబు ఉన్నారు. వీరందరూ ఇటీవలే తొందరపాటులో వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీకి వెళ్లారు. అక్కడ వీరికి తగిన గుర్తింపు లేకపోగా, అవమానాలు ఎదుర్కోవాల్సి రావడంతో పరిస్థితి అర్థమైంది. తప్పు చేశామని తెలుసుకొని మళ్లీ మంత్రి రోజా సమక్షంలో పార్టీలో చేరారు.

బాబును ఛీ కొడుతున్న జనం

నగరి: అబద్ధాల బాబును జనం ఛీ కొడుతున్నారని మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి అన్నారు. ఆయన మున్సిపల్ పరిధిలోని టీఆర్ కండ్రిగలో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి మోసం చేసిన సంగతిని గుర్తు చేశారు. బ్యాంకులో పెట్టిన నగలు విడిపిస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి బాబు అందరికీ పంగనామం పెట్టిన విషయాలేవీ ఎవరూ మరిచిపోలేదన్నారు. మాటపై నిలబడి సంక్షేమాన్ని అందించడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సుభిక్షమైన పాలన కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్, పార్టీ నాయకులు శశికుమార్, హరి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రతి పథకం పేదింటి వరకు ..

ప్రతి పథకం పేదింటి వరకు తీసుకెళ్లిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే అని మంత్రి ఆర్కేరోజా సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి 10వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించి, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించే కరపత్రాన్ని అందజేశారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి మంచి చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి పనులు చేసి వారి మనసును గెలుచుకున్న పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. ప్రజలకు మంచి చేసి గెలవాలని చూసే పార్టీ వైఎస్సార్‌సీపీ అయితే ప్రజలను మభ్యపెట్టి గెలవాలని చూసే పార్టీ టీడీపీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్‌రెడ్డి, ఇంద్రయ్య, మురుగ, దయానిధి, కో–ఆప్షన్ సభ్యులు హమీద్, ఎల్లప్ప రెడ్డి, నాయకులు సలీం, మూసా, కృష్ణమూర్తి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న మహిళా నేతలు





ఎన్నికల ప్రచారంలో రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఓట్లు అభ్యర్థిస్తున్న మహిళా నేతలు లక్ష్మి, సుమతి, లావణ్య

కృపాలక్ష్మి గెలుపునకు కృషి చేద్దాం



చిన్నకలికిరిలో వైఎస్సార్ సీపీ నేతలను సన్మానిస్తున్న స్థానిక నాయకులు

పెనుమూరు(కార్వేటినగరం): గంగాధరనెల్లూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి గెలుపుకు ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేద్దామని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామసాని విజయకుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం పెనుమూరు మండలం చిన్నకలికిరి, పెద్ద కలికిరి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్నకలికిరిలో సర్పంచ్ తంగవేలు పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మహాసముద్రం సురేష్‌రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కన్నా ఎక్కువ మెజారిటీతో ఆయన కుమార్తె కృపాలక్ష్మిని గెలిపించాలన్నారు. ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. పెనుమూరు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బండి కమలాకరెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చాయన్నారు. ఆ పథకాలే వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, వడ్డెర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మనోహర్, ఎంపీటీసీ సభ్యులు పయణి, సర్పంచ్ తంగవేలు, సాతంబాకం సర్పంచ్ జయచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాము, ఉపాధ్యక్షులు మురళి, గంగుపల్లె రవి, వాసుదేవపురం రాజారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురుమూర్తి, హరికృష్ణ, రమేష్, నారాయణరెడ్డి, తూపల్లె సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉదయమే మండుతున్న ఎండలు

- ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందిస్తున్న ప్రభుత్వం
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యాధికారులు

పుత్తూరు: రోజు రోజురకూ పెరుగుతున్న ఎండ తీవ్రతకు ప్రజలు అవస్థలు పడుతున్నారు.

ఎండ వేడి ఉదయం నుంచే అధికంగా ఉండడంతో జనం గడప దాటడానికే భయపడిపోతున్నారు. ఉదయం 10 గంటలకే ఇంటిముఖం పడుతున్నారు. సాయంత్రం 4 గంటల తరువాత కానీ జనం రోడ్లపై కనిపించడం లేదు. వైద్యులు కూడా మధ్యాహ్న సమయంలో బయట తిరిగితే వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. ప్రత్యేకించి పిల్లలు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకొంటోంది. విద్యార్థులకు ఒంటి పూటతో పాఠశాల నిర్వహణ చేపట్టింది. ఉపాధి కూలీలకు నిర్ణీత వేళల్లోనే పనులను అధికారులు పురమాయిస్తున్నారు. ముఖ్యమైన పనులు ఉంటేనే ప్రజలు మధ్యాహ్నం వేళ బయటకు రావాలని, లేనిపక్షంలో ఇళ్లలోనే ఉండాలంటూ సూచనలు చేస్తున్నారు. బయటకు వచ్చే సమయంలో తలకు టోపీ, కళ్లద్దాలు ధరిస్తే మంచిదని చెబుతున్నారు.



ఈత కొడుతున్న పిల్లలు

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ఎండ తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం పీహెచ్‌సీలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తోంది. ఉపాధి కూలీలు ఎండలో పని చేయడం ద్వారా డీహైడ్రేషన్‌కు గురవుతూ ఉంటారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి ఉపాధి కూలీలకు ఆశా వర్కర్లచే ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్నారు. కూలీలు నిర్ణీత వేళల్లో మాత్రమే పనులు చేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టారు. జనం రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సైతం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించేందుకు అధికారులు తగిన చర్యలు చేపడుతున్నారు.

వడదెబ్బ లక్షణాలు

- చెమట పట్టక పోవడం
- శరీరం ఉష్ణోగ్రత పెరగడం
- వణుకు, ఫిట్స్ రావడం
- అపస్మారక స్థితికి వెళ్లడం

ప్రథమ చికిత్స ఇలా చేయండి



వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశానికి చేర్చాలి. చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకూ ఇలా చేస్తూ ఉండాలి. ఫ్యాన్ గాలి లేదా చల్లని గాలి తగిలేలా చూడాలి. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణాన్ని, లేక ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలి. స్పృహ లేని వ్యక్తికి నీరు తాగించకూడదు. వీలైనంత త్వరగా దగ్గరలో ఉన్న పీహెచ్‌సీకి తరలించాలి.

–డాక్టర్. కె.హేమభూషణ్, పీహెచ్‌సీ వైద్యాధికారి, పరమేశ్వరమంగళం

బంగారు భవిత కోసం ఫ్యాన్‌కు ఓటేయండి

- అందరికీ అందుబాటులో ఉంటా
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కే.కృపాలక్ష్మి



వెదురుకుప్పం: ప్రచారం చేస్తున్న జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

వెదురుకుప్పం: పేదల బంగారు భవిష్యత్తు కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కృపాలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని నెమలగుంట, కాపుమొండివెంగనపల్లె, బలిజమొండి వెంగనపల్లె, బ్రాహ్మణపల్లె, గొల్లపల్లె, బండమీద ఇండ్లు, చవటగుంట, సంతబయలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగనన్న ఒక్కరే పేదల తలరాతలు మార్చారని చెప్పారు. ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలను కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులకు అందించిన ఏకైక సీఎం జగనన్నే అని చెప్పారు. జగనన్న వేసే ప్రతి అడుగూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. గ్రామాల్లో గత 58 నెలల కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టి పాలనలో నూతన ఒరవడిని తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. పేదల భవితకు బంగారు బాటలు వేయాలన్న తపనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలతో బడుగు బలహీన వర్గాల కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడి, వారి జీవన ప్రమాణాల్లో సమూల మార్పులు వచ్చాయన్నారు. టీడీపీ అధికార వ్యామోహం కోసం కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే జనాల వద్దకు వచ్చి, కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తున్నట్లు చెప్పారు. మీరు తీసుకునే నిర్ణయం మీ భవిష్యత్తుపై ఆధారపడి ఉందన్నారు. నవరత్నాల ద్వారా నవశకానికి నాంది పలికి, తద్వారా మరిన్ని సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన దిశగా పయనిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. మీరు తీసుకునే నిర్ణయంపై మీ పిల్లల బంగారు భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచిగా ఆలోచించి, జగనన్నను సీఎం చేసుకుంటేనే మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రచారానికి వచ్చిన కృపాలక్ష్మికి మహిళల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ప్రచారంలో జగనన్న నినాదం హోరెత్తింది. తొలుత ఆమె పాస్టర్ ఆశీర్వాదం తీసుకుని ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బండి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర కార్యదర్శి ధనంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, వైస్ ఎంపీపీ రమణసుబ్రమణ్యం, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు భాస్కర్, చిన్నబ్బ, మునిచంద్రారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, మాజీ ఎంపీపీ అరుణ, సింగిల్‌విండో డైరెక్టర్ మునికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు రాజేశ్వరి, గోవిందయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, రోశిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, హేమశేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, గోవిందన్, వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలార్ ప్రకాష్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శివాజీ, సీనియర్ నాయకుడు భీమశంకర్‌రెడ్డి, యువత మండల మాజీ అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు జగదీశ్‌రెడ్డి, రామకృష్ణ, వెంటకేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఈశ్వర రెడ్డి, బొజ్జారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్‌కే ఓటేయండి

పాలసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల యజ్ఞం నిర్విఘ్నంగా కొనసాగాలంటే ప్రజలంతా ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, పార్టీ మండల కన్వీనర్ తులసి యాదవ్, పెనుమూరు మార్కెట్ డైరెక్టర్ రమాదేవి తెలిపారు. మంగళవారం మండలంలోని తొట్టికండ్రిగ, బలిజకండ్రిగ, కేజే పురం, ఇందిరానగర్, పావులూరు కండ్రిగలో పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని కోరారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

సన్నగుంట లోకయ్య, పాలసముద్రం దళితవాడ విజయ్, దినేష్, లక్ష్మణన్‌తోపాటు 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, పార్టీ మండల కన్వీనర్ తులసి యాదవ్, సుందరరాజు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ గాలి మహేష్ బాబు, చంద్రశేఖర్‌రాజు, వరదరాజు, చిన్నవరదరాజు, సిద్ధమందడి, అరుల్, కుట్టి, ప్రేమ్‌కుమార్, ఆనందన్, ప్రకాష్, రవిరెడ్డి, గోపాల్, సుమన్, ధనంజయరెడ్డి, కేశవనన్, షణ్ముగరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.









వెదురుకుప్పం: ఓటర్లను అభ్యర్థిస్తున్న కృపాలక్ష్మి, పాలసముద్రం: ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు, కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి



ప్రచారం చేస్తున్న ఇందిరా ప్రియదర్శిని

కార్వేటినగరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి, సంక్షేమ పాలన అందించారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తెలు ఇందిరా ప్రియదర్శిని, ప్రతిభాగాంధీ అన్నారు. మంగళవారం మండలంలోని టీకేఎంపేటలో ఎంపీపీ లత, ఎంపీటీసీ సభ్యురాలు నందిని ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి చరిత్రలో నిలిచిపోవడం ఖాయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అందించి, అభివృద్ధి చేసి చూపిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారు జామున తలుపు తట్టి పింఛన్లు అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని చెప్పారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ నాయకులు, కార్యకర్తలకే పథకాలు ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి వివరిస్తూ, 2024 ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి, ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, పట్టాభిరెడ్డి, లోకనాథరెడ్డి, సుందర్‌రాజ్, కుప్పారెడ్డి, రంగయ్య, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి, ధన్‌రాజ్, శేషాద్రి, రాజారాం మండడి, శ్రీనివాసులు, ఆర్.సుబ్రమణ్యం, దాము పాల్గొన్నారు.